TIMES OF VARTHA (2-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/2/2024 6:12 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 02 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 60 | పేజీలు 09 | వెల : 6/-


## ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డు

ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలి

దసరా లోపు లబ్దిదారులకు డబుల్ ఇండ్లు

రాష్ట్ర వ్యాప్తంగా 7,144 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, యూనిక్ నెంబర్‌తో డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందించనున్నట్టు రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎస్ శాంతి కుమారితో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటి (యూడిఏ), ఎల్ఆర్ఎస్, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ధాన్యం కొనుగోళ్ళు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నామనీ, ఇప్పటికే ఆ ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, పూర్తిగా పట్టణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు లేదా డివిజన్లను ఎంచుకోవాలని సూచించారు. ఈ నెల మూడు నుంచి ఏడు వరకు గుర్తించిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో (డోర్-టు-డోర్) వివరాలను పకడ్బందీగా సేకరించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షించేందుకు గాను ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నియమిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే మండలానికి ఒక తహశీల్దారును కూడా నియమిస్తున్నట్టు వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టులో ఎదురయ్యే మంచి చెడులను, పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ నెల మూడవ తేదీన పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. గత నాలుగేండ్ల నుంచి లక్షలాది మంది ఎల్ఆర్ఎస్ కోసం ఎదురు చూస్తున్నారనీ, ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో జరగడం లేదనీ, కొన్ని జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు ఉంటే పదుల సంఖ్యలో పరిష్కరించడం పట్ల పొంగులేటి అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (యూడిఏ)ల పరిధి పెంపు, కొత్త యూడిఏల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే కలెక్టర్లు పంపించాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్‌బెడ్ రూం ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేసి దసరా లోపు వారికి అప్పగించాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఇందుకోసం జిల్లా ఇన్-చార్జ్ మంత్రి చైర్మెన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా మరికొంతమంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్ట పోయిన ఖమ్మం, సూర్యాపేట, కొత్తగూడెం, మహబూబాబాద్

మిగతా 9లో..

## మూసీ ప్రక్షాళన షురూ

మలక్‌పేటలో నది రివర్‌బెడ్‌లో ఉన్న నిర్మాణాలు నేలమట్టం

పలుచోట్ల అడ్డగింతలు, మరికొన్ని చోట్ల స్వచ్ఛందంగా ఇళ్లు ఖాళీ

ఎంఐఎం ఎంఎల్ఏ బలాలకు వ్యతిరేకంగా నినాదాలు

నష్టపోతున్నాం..ఆదుకోవాలని అధికారులకు బాధితుల వేడుకోలు

కోర్టు ఆదేశాలతో గచ్చిబౌలిలో స్వయంగా నిథమ్ కూల్చివేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



మూసీ నది వెంట ఇండ్ల కూల్చివేతలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానికులకు, పోలీసులకు మధ్య పలుచోట్ల వాగ్వాదం చోటుచేసుకోగా, రెవెన్యూ అధికారుల ఆదేశాలమేకు జరుగుతున్న కూల్చివేతలను అడ్డుకునే ప్ర యత్నం బాధితులు చేశారు. ఈ సందర్భం లో కాస్తంత ఉద్రిక్తత వాతావరణం మలక్‌పేటలోని మూసానగర్‌లో చోటు చేసుకుంది. అయితే, పోలీసుల రంగ ప్రవేశంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే బలాల అక్కడకు రాకపోవడంతో ఆయనకు వ్యతిరేకంగా బాధితులు పెద్దఎత్తున నినదించారు. పలువురు బాధితులు నేరుగాస్థానిక ఎమ్మెల్యే బయటకు రావాలని డిమాండ్ చే శారు. ఇదిలా ఉంటే తమకు తీరని అన్యా యం జరుగుతుందని, తమకు న్యాయం చే యాలని పలువురు బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. మలక్‌పేట్ నియోజకవర్గంలోని మూసానగర్, శంకర్‌నగర్, వినాయక్‌నగర్‌లలో కూల్చివేతలు జరిగాయి. చాలా మంది ఇండ్ల యజమానులు సంఘటనా స్థలానికి రావడానికి ఆసక్తిని చూపడలేదని వారి ఇండ్లలో అద్దెకు ఉంటున్నవారు వెల్లడిస్తున్నారు. దీంతో మూసీనది వెంట కూల్చివేతల్లో కొంత గందరగోళం నెలకొన్నది. మరోవైపు శంకర్‌నగర్‌లో మూసీ రివ ర్ బెడ్‌లోని ఇళ్లను స్వచ్ఛందంగా పలువురు ఖాళీ చేశారు. దీంతో అధికారులు కూలీలను పెట్టి ఆ ఇళ్లను నేలమట్టం చేశారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి డబుల్‌బెడ్రూం ఇళ్లకు తరలించారు.

### ఉద్రిక్తత..

మూసీనది వెంట కూల్చివేతల నేపథ్యంలో మూసానగర్‌లో కొంత ఉద్రిక్తత నెలకొన్నది. కూల్చివేతలకు సిద్ధమవుతోన్న సిబ్బందిని అడ్డుకునే ప్రయత్నం బాధితులు చేస్తుండగా పోలీసులు జోక్యం చేసుకోవడంతో.. పోలీసులకు, బాధితులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తమకు న్యాయం జరిగే వరకు కూల్చివేతలు చేపట్టరాదంటూ బాధితులు కూల్చివేసేందుకు వచ్చిన సిబ్బందిని అడ్డుకున్నారు. జెసిబిలు, బుల్డోజర్లను తీసుకొస్తే.. బాధితులు పెద్ద ఎత్తున అడ్డుకుంటునారనీ, అదికాస్త కూల్చివేతలకు వ్యతిరేకంగా జనం పోగవుతున్నారని గ్రహించిన రెవెన్యూ అధికారులు జెసిబిలు, బుల్డోజర్లను ప్రక్కనపెట్టి కేవలం సిబ్బందితోనే కూల్చవేతలను చేపడుతున్నారు. దీంతో వారిని బాధితులు అడ్డుకునేందుకు యత్నించారు. సిబ్బందిని బాధితులు అడ్డుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని బాధితులను సముదా యించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలోనే పోలీసు లకు, బాధితులకు మధ్య వాగ్వివాదం పెద్ద ఎత్తున జరిగి కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. అనంతరం పోలీసులు భారీగా అక్కడకు రావడంతో సద్దుమనిగింది. అనంతరం మలక్‌పేట్ ఎమ్మెల్యే బల్లాలకు వ్యతిరేకంగా బాధితులు నినదించారు.

మిగతా 9లో..

## కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంపు



ఏకంగా రూ. 48.50 పెరుగుదల

అక్టోబర్ 1 నుంచే అమలు

న్యూఢిల్లీ : ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు మరోమారు షాక్ ఇచ్చాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను పెంచాయి. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.48.50 మేర పెరిగినట్టు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం ఉదయం ప్రకటించాయి. పెరిగిన ధరలు అక్టోబర్ 1 నుంచే అమల్లోకి రానున్నట్టు వెల్లడించాయి. ధరల పెంపు తరువాత దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691 నుంచి రూ.1,740కి పెరిగింది. కోల్‌కత్తాలో రూ.1,802 నుంచి రూ. 1,850.50కి, ముంబయిలో రూ.1,644 నుంచి రూ.1,692.50కి, చెన్నైలో రూ.1,855 నుంచి రూ.1,903కి పెరిగాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. కాగా అంతకు ముందు సెప్టెంబర్ 1, ఆగస్టు 1న కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను కంపెనీలు పెంచాయి. ఇక 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదని, పాత ధరలే యథాతథంగా కొనసాగుతాయని చమురు కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రతి నెలా 1న ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా మంగళవారమూ సవరించిన ధరలను ప్రకటించాయి.

## ప్రజలారా.. మీ ఆయుధం మేమవుతాం..

మీ ఇండ్లపై బుల్డోజర్ దిగాలంటే..

ముందు బీజేపీ కార్యకర్తలను తాకాలి

మీ ఆస్తులకు మేం రక్షణగా ఉంటాం...

తెగించి కొట్లాడేందుకు బీజేపీ సిద్ధం

పేదల ఇండ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా..?

మూసీ ప్రక్షాళన పేరుతో


పేదల ఇండ్లపై హైడ్రా దాడులు

హామీల అమలు, మాజీ సర్పంచుల బిల్లుల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే

హైడ్రా దాడులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ బర్కత్ పురాలో ఎంపీ లక్ష్మణ్‌తో సేవా పక్వాడ్ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన బండి సంజయ్


టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:



హైడ్రా దాడుల విషయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. హైడ్రా దాడులపై ప్రభుత్వం పున: సమీక్షించుకోకుంటే బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్దంగా ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రజాలరా.... మీకు అండగా బీజేపీ ఉంది. మీ ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటాం. మీ ఆయుధం మేమవుతాం. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. మీ ఇండ్లపై హైడ్రా బుల్డోజర్లు దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలపైన, మాపైన బుల్డోజర్లపై దిగిన తరువాతే మీ ఇండ్లను తాకాలి. అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నం. ప్రభుత్వం కూడా పేదల ఇండ్ల కూల్చే ముందు దానికి సిద్ధం కండి. ఈ విషయంలో ఎందాకైనా తెగించి కొట్లాడేందుకు రడీగా ఉన్నం"అని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ బర్కత్ పురాలోని బీజేపీ సిటీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా పక్వాడ ఫోటో ఎగ్జిబిషన్ ను రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ హైడ్రా దాడులు, కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ చేసిన మోసాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఏమన్నారంటే...మంగళవారం ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రతి ఒక్కరూ వీక్షించాలి. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నా. తెలంగాణలోని ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా, ఏ వ్యక్తిని కదిలించినా హైడ్రా దాడులపైనే చర్చ జరుగుతోంది. హైడ్రా దాడులను చూసి బాధపడనోడు పాపాత్ముడు. మరి ప్రభుత్వం ఎందుకు పున: సమీక్షించుకోవడం లేదో అర్ధం కావడం లేదు. పైగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ప్రచారం చేయిస్తున్నారు. సర్కార్ తీరు డామిట్ కథ అడ్డం తిరిగినట్లుగా ఉంది. పెద్దలు ఆక్రమించిన భవనాలను కూలగొడతారని మేం మొదట భావించాం. కానీ పేదల ఇండ్లు కూలుస్తున్నారు. పేద ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. కొత్త ఇల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేస్తే... ఆ ఇంటి తోరణాలు వాడకముందే వచ్చి కూల్చేస్తున్నారు. అన్ని అనుమతులు తీసుకుని, బ్యాంకు రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే.. వాటిని కూల్చడం ఎంత వరకు న్యాయం? వాళ్లంతా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుని బతుకుతున్న కుటుంబాలు. ఆ ఇండ్లపై దాడులు చేస్తే వాళ్లకు దిక్కెవరు? వాళ్లు ఎట్లా బతకాలి? కాంగ్రెస్ తీరువల్ల హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిన్నది. తెలంగాణలో ఆర్ధిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నది. దీనిపై ఆలోచించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడం సరికాదు. బీజేపీ పూర్తిగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ దాడులకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందిస్తున్నాం. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాడుతుంది. పేద ప్రజాలరా.... మీకు అండగా బీజేపీ ఉంది. పేదలకు ఆయుధంగా బీజేపీ మారబోతోంది. మీ ఇండ్లపై బుల్డోజర్లు దిగాలంటే... ముందు బీజేపీ కార్యకర్తలపైన,మాపైన బుల్డోజర్లపై దిగిన తరువాత మీ ఇండ్లను తాకాలి. అందుకు పూర్తిగా సన్నద్ధమై ఉన్నం. ప్రభుత్వం కూడా పేదల ఇండ్ల కూల్చే ముందు దానికి సిద్ధం కండి.సిగ్గుండాలే.. పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? పేదల ఉసురు తీసుకోవడమే ఇందిరమ్మ రాజ్యమా? 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేయడమే ఇందిరమ్మ రాజ్యమా?.. పేదలు కన్నీళ్లు పెడుతుంటే మీకు కన్పించడం లేదా? బీఆర్ఎస్ కు, మీకు తేడా ఏముంది? గతంలో బీఆర్ఎస్ కూడా ఇట్లనే చేసింది. మీరు అదే పంథా కొనసాగుతున్నరు. మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా బీఆర్ఎస్ మోసం చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా వాళ్లను మోసం చేస్తూనే ఉంది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ మోసం చేసింది... కాంగ్రెస్ సైతం 6 గ్యారంటీల అమలు పేరుతో ఓట్లు దండుకుని ప్రజలను నిండా మోసం చేసింది. పేదల స్థల్లాల్లోనే కలెక్టరేట్లు, ఫైర్ స్టేషన్ల నిర్మాణం పేరుతో పేదల స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చేస్తోంది. అందుకే పేదలకు అండగా ఉండటానికి, ప్రజల ఆస్తులు కాపాడటానికి బీజేపీ తెగించి కొట్లాడేందుకు సిద్ధమైంది. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే ప్రణాళిక రూపొందించి అమలు చేయబోతున్నాం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-10-2024


## పాఠశాల ప్రాంగణంలో బురదమయం



**విద్యార్థుల ఇబ్బందులు**

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఉప కోశాధికారి కార్యాలయం, ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో బురదమయంగా మారింది. పాఠశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు బురద వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని స్థానిక విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.బురద పేరుకపోవడంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కరాటే నేషనల్ ఓపెన్ ఛాంపియన్ షిప్



**యూ -14 కటాస్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థిని**

**తుంగతుర్తి జడ్పిహెచ్ఎస్ (గర్ల్స్) పాఠశాల విద్యార్థిని పులి కృష్ణవేణి**

టైమ్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి( పోతరాజు వెంకన్న)

నేషనల్ ఓపెన్ చాంపియన్ షిప్ కరాటే యు -14 కటాస్ విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తుంగతుర్తి విద్యార్థిని పులి, కృష్ణవేణి బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినికి ప్రశంస పత్రం మరియు మెడల్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అమ్మాయిలకు ఆత్మరక్షణకు మానషిక ధృడత్వం కు కరాటే ఒక ఆయుధమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అరుణ,అంబేద్కర్, పి ఈ.టి,క్రిష్టయ,సురేష్,విఘ్నేశ్వరి,రుక్మిణి,పుష్పలత, చంద్రకళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



నాగులవంచ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగినాయి. పాఠశాల చిన్నారులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను శోభాయమానంగా పలు రకాల పూలతో పేర్చి బతుకమ్మకు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో తాము రూపొందించిన బతుకమ్మలను ఉంచి వలయాకారంలో బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు తాళాలతో నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలురకాల గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయునీలు పాఠశాల నుంచి బతుకమ్మలతో పాఠశాల మైదానం వరకు ప్రదర్శనతో కనువిందు చేసి సంబురాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ విశ్వవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుతున్నాయన్నారు. పుష్పాలనే భగవంతునిగా భావించి కొలిచే అరుదైన పర్వదినం బతుకమ్మ సంబరాల ద్వారా తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి**

**రెండు పడక గదులు పంపిణీ చేయాలి**

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**






టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి లికలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి హాజరయ్యారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10న రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశం లో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కృష్ణవేణి, డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.

## పొంగిలేటి ఇంటిపై జరిగిన దాడుల ను ఖండించిన కేబుల్ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీ నివాస్ రెడ్డి ఇంటిపై జరిగిన ఈడి దాడులను ఖండించిన తెలంగాణ రాష్ట్ర గ్రామీణ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు కన్నెబోయిన సీతారా మయ్య. విలేకరుల సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి బీద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన కొనసాగుతుందనే అక్కసుతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల మీద మంత్రుల మీద కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం అక్కసుతో ఈడి దాడులతో ప్రభుత్వాన్ని , కాంగ్రెస్ పార్టీ ఆత్మ స్థైర్యాన్ని కోల్పోయే విధంగా చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు. పన్నిన, నిత్యం ప్రజల మధ్యలో ఉండే శీనన్న ను ఏ విధంగా కాపాడుకోవాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు తెలుసని, ఇటువంటి కుయుక్తులు తో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మీ బలమెందో ప్రజలే తీర్పు నిచ్చారని, బుద్ధి మార్చుకోకపోతే రేపు జరిగే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హితవు పలికారు.

## కొదమూరు ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండల పరిధిలోని కోడుమూరు ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఓవర్సీ బ్యాంక్ ఆధ్వర్యంలో వితరణ చేసిన కంప్యూటర్ను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ప్రారంభించినారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పా ర్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి,పెంటాల అప్పారావు పాల్గొన్నారు

## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా 2లక్షల రైతు రుణమాఫీ చేయాలి





**అధ్యక్షుడు నర్రి స్వామి కురుమ**

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపుర రిపోర్టర్ గజం శ్రవణ్

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాల వల్ల అనేకమందికి కొత్త రేషన్ కార్డులు 10 సంవత్సరాల నుంచి రాలేదు కాబట్టి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రెండు లక్షల రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అదేవిధంగా హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలు తొలగించడం సమంజసమే అయినప్పటికీ పేదవారికి పునరావాసం కల్పించిన తర్వాత వారి నివాసాలను కూల్చితే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు. ఆరు గ్యారంటీలను వీలైనంత త్వరగా అమలు చేయాలన్నారు న్యాయవాదులకు రక్షణ చట్టాలని ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనిమల్ల శ్రీరామ్,రామ్ ప్రతిజ్ఞ చారి, ముషాం చంద్రశేఖర్, వీరస్వామి,రసమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో వెంకటేశ్వర కాలనీ దగ్గర 20 కుక్కలు సంచరిస్తూ వున్నాయి.తద్వారా స్కూల్ కి వెళ్తున్న చిన్నపిల్లలుపై దాడికి పాల్పడుతున్నాయి. ఇప్పటికే బయట ఎంతో మంది చిన్న పిల్లలని చంపిన ఘటనలు ఎన్నో చూశాం. కావున ఈ కుక్కల భారీ నుండి పిల్లలని ,ప్రజలని కాపాడాలని కోరుతున్నాం. గతంలో గ్రామ సర్పంచ్ గా వున్న సామల వెంకటేశం గతంలో కుక్కలని సంపించడం తో పాటు కొన్ని డాగ్ స్క్వాడ్ బృందాలు పట్టుకొని వెళ్ళడం జరిగింది. ఇప్పుడు గ్రామంలో సుమారు 500 కుక్కలకుపై చిలుకు వుండవచ్చు కావున దృష్టిలో ఉంచుకొని కుక్కల భారీ నుండి పిల్లలని ప్రజలని కాపాడాలని కోరుతున్నాం. కావున దృష్టిలో ఉంచుకొని కుక్కల భారీ నుండి పిల్లలని ప్రజలని కాపాడాలని కోరుతున్నాం.

## శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినీలు, వారి తల్లులు, మహిళ ఉపాధ్యాయురాలు తంగేడు పూలు, గునుగు పూలు, గుమ్మడి పూలతో, గౌరమ్మతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దాసరి రాములు, అధ్యక్షులు సూరం లక్ష్మీనారాయణ, బండారి సూరిబాబు, ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలకు సాంప్రదాయ వారసత్వాన్ని అందివ్వాలి



**రావుల కళాబాయి, చీకటి సరోజన ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్

పిల్లలకు ఆస్తులతో పాటు సాంప్రదాయ వారసత్వాన్నీ అందివ్వాలని బొడ్డెమ్మ ఉత్సవాల నిర్వాహకురాలు రావుల కళాబాయి అన్నారు. వరంగల్ మహానగరంలోని రంగశాయిపేట కటిక వాడలో బొడ్డెమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. గత 9 రోజులుగా మహిళలు ఆనందంగా ఆడిన పీట బొడ్డెమ్మ (గౌరమ్మ)ను మంగళవారం స్థానిక బెస్తం చెరువులో నిమజ్జనం చేశారు. పిల్లలు, మహిళలు ఆటపాటలతో మళ్లీ రావాలమ్మ అంటూ గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ సందర్భంగా రావుల కళాబాయి మాట్లాడుతూ.. మన పండుగలే మన సంస్కృతి, సాంప్రదాయాలు అని వాటిని గౌరవించడంతో పాటు వాటిని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆడ పిల్ల పుడితే బొడ్డెమ్మ వేసుకుంటా అని మొక్కుకొని మరి బొడ్డెమ్మను వేసుకునే వారన్నారు. ఆదిశక్తి జగన్మాత అయిన గౌరమ్మ (పార్వతి) ను మహిళలు తమ ఇష్ట దైవంగా కొలుస్తూ పూజించడం అందులో ప్రకృతిని ఆరాధించే విధంగా తీరొక్క పూలను పేర్చి పూలల్లోనే దేవతను చూసే గొప్ప సాంప్రదాయం కలిగి ఉన్నందుకు తెలంగాణ ఆడపడుచుగా గర్వపడాలన్నారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. రంగశాయిపేటలోని ఆదర్శనగర్ ఉరుసు రోడ్డు చీకటి సరోజన ఆధ్వర్యంలో బొడ్డెమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘంలో శంకేశి కోమల, శేర్ల నర్సమ్మ, మమతల ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుండి, బక్కివాడలో దామెరకొండ శ్రీలత, రజితల ఆధ్వర్యంలో 20 సంవత్సరాల నుండి స్థానిక మహిళల ఆధ్వర్యంలో బొడ్డెమ్మ ఉత్సవాలను నిర్వహించి మంగళవారం స్థానిక బెస్తం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి సరోజన, ఇటికాల సంధ్యారాణి, శంకేసి రమాదేవి, చిట్ల ఉషారాణి, చిట్ల సంధ్యారాణి, మిట్టపల్లి రమాదేవి, పేరాల పుష్ప, వంచనగిరి కరుణశ్రీ, బంగారి సుమలత గౌతమ్, సరస్వతి, శంకేసి చిన్న రమాదేవి, విలాసాగరం శ్రీదేవి, నాగపురి రాధిక, ఇనుముల లలిత, సకినాల సునీత, గుండ వనిత, పోకల ఉమాదేవి, నీరజ తదితరులు పాల్గొని బొడ్డెమ్మ (గౌరమ్మ) ను నిమజ్జనం చేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-10-2024


# సిఐటియు ప్రతిపక్ష కార్మిక సంఘంగా తన బాధ్యతను నెరవేరుస్తుంది

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సింగరేణిలో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వడానికి పోరాటం చేశామని, అదేవిధంగా వారు మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలన్నీ రెండు సంవత్సరాల కాలంలో అమలు చేయించేలా ఒత్తిడి తెస్తూ, ప్రతిపక్ష కార్మిక సంఘంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తన బాధ్యతను నెరవేరుస్తుందని యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండే శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిపై కార్మికులను కలుసుకొని, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే లాభాల వాటా విషయంలో కార్మికుల మన్ననులు పొందలేకపోయారని, పోరాట సంఘమని గెలిపిస్తే, అధికారం ఎక్కువ రోజులు కావాలని, ఆలస్యం చేశారని విమర్శించారు. గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం వచ్చినందున ఇప్పటికైనా స్ట్రక్చర్ సమావేశాల కొరకు యాజమాన్యంపై ఒత్తిడి చేసి, మొదటి సమావేశంలోనే అలవెన్సుపై ఐటి మాఫీ, సొంతింటి కల, మారుపేరు వంటి అంశాలను మొదటిగా పరిష్కరించి, కార్మికుల మెప్పు పొందాలని డిమాండ్ చేశారు. అన్ని గనుల పైన లాభాల గురించి విడుదల చేసిన కరపత్రానికి, అసలు లాభాలకు తేడాలు ఉన్నందున సరిచూసుకోవాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉండగా తప్పుడు లాభాలు ప్రకటిస్తున్నారని, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసి, తీరా గెలిచాక శ్వేతపత్రం అడగడం తప్పు అన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. పలు కార్మిక సమస్యలు గత కొన్ని సంవత్సరాల పెండింగ్లో ఉంటున్నందున వాటిపై దృష్టి పెట్టి, పరిష్కరించాలని కోరారు. ఏరియాలో సైతం డిస్పెన్సరీ, ఆసుపత్రులలో వైద్యులు సరిగా ఉండటం లేదని ఆరోపించారు. రానున్న చలికాలన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులకు రావలసిన గరం కోట్లు సకాలంలో ఇప్పించడంతో పాటు ఈసారైనా నాణ్యమైన బాట బూట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బిఎంఎస్, సిఐటియు, ఏఐటియుసి, హెచ్ఎంఎస్ నాలుగు జాతీయ కార్మిక సంఘాలు కలిసి 8750 రూపాయల పెరుగుదలతో 93,750 రూపాయల మెరుగైన పిఎల్ఆర్ బోనస్ సాధించామని, ఇది కార్మిక సంఘాల ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కకుండా, కార్మికుల పక్షాన ప్రతిపక్షంగా చేస్తున్న సూచనలను, విమర్శలను అర్థం చేసుకొని కార్మిక సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సూచించారు. కార్మిక సంఘాలు ఇచ్చే పిలుపులో కార్మికులందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సభ్యత నమోదు కార్యక్రమంలోనూ ఉద్యోగులు పాల్గొని, పోరాడే కార్మిక సంఘాలకు తోడు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి చీకటి వంశీ, నాయకులు ఆదర్శ్, చైతన్య రెడ్డి, రాంబాబు, సీనియర్ నాయకులు అలవల సంజీవ్ లు పాల్గొన్నారు.


# రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సింగరేణి విశ్రాంతి కార్మికులు, వయోవృద్ధులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గత జ్ఞాపకాలు నెమరు వేసుకొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, నవ మాసాలు మోసి, కని, పెంచి, పెద్ద జేసి, ఎంతో కష్టపడి విద్య బుద్ధులు నేర్పించి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను, వయోభారం పైబడ్డదని కొడుకులు, కోడళ్ళు వారిని కష్టపెట్టకుండా, ఇబ్బందులు గురి చేయకుండా, సంతోషంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో కృష్ణ కమల్ సింగ్, ఎంఈఓ ఎస్ మల్లేశం లు హాజరై, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు ఆకుల సత్తయ్య, తాలిబ్ ఖాన్, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సలహాదారులు ఓజ్జల మనోహర్, నందిని ట్రేడర్స్ రెడ్డి, రోసిరెడ్డి అంజన్న, సత్యనారాయణ రెడ్డి, దండే మధు, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, సురేందర్, కృష్ణారావు, మార్కండేయ మహేష్, తిరుపతిరెడ్డి, పర్వతాలు యాదవ్, రామస్వామి, రాజేశం, చారి, సందీప్, దత్తాత్రేయులు, లక్ష్మణ్, రాజన్న, పెద్ది రెడ్డి, గడ్డం శ్రీనివాస్, విజయ్, విగ్నేష్, హరికృష్ణ, రాజేందర్, ప్రేమ్ రావు, ఇంద్రసేనారెడ్డి, చందు, కైరం జనార్ధన్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, జీవితంలో అభివృద్ధి చెంది, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ ఆకాంక్షించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవం (వెల్కమ్ పార్టీ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అమీరున్నిసా, జి శ్రీనివాస్, కే చంద్రకళ, ఎం రామయ్య, ఆర్ రాజమల్లు, కే జగన్మోహన్, సిహెచ్ బానేష్, ఎండి వజీర్ అలీ, బి ప్రదీప్, ఈ ప్రభాకర్, కె కోటేశ్వర్, సిహెచ్ సతీష్, శ్రీకాంత్, ఏ అనిత, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడ్డ ఆనంద్‌కు ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఇటీవల ఇంటి పై నుండి ప్రమాదవశాత్తు జారి పడి గాయపడిన మందమర్రి ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు, కామెర ఆనంద్ కు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. మందమర్రి పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పట్టణంలోని ఆనంద్ స్వగృహంలో ఆయనను పరామర్శించి, రమేష్ కు తక్షణ సహాయం కింద 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ, కామెర ఆనంద్ ఇటీవల ఇంటి పైనుండి ప్రమాదవశాత్తు జారి పడడంతో వెన్ను బొక్క విరగడంతో హైదరాబాద్ లో మెరుగైన వైద్యం చేయించుకొని, ప్రస్తుతం ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు. ఆనంద్ కు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు ఆర్ సుజిత్, లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి, కార్యదర్శి బదవాత్ కృష్ణ, కార్యనిర్వాహణ కార్యదర్శి జూపాక సది, మూల అశోక్ రెడ్డి, కామెర గణేష్, రాము లు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు



స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని పెద్దవంగర ఎన్.జె.పీ.టీ. బీసిబి రెసిడెన్షియల్ పాఠశాల పరిసరాల ప్రాంగణంలో నిర్వహించారు. మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు మంగళవారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పెద్దవంగర మండలం మహబూబాబాద్ జిల్లా ఎంజెపీటీ బీసిబి రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు విద్యార్థులచే పరిసరాల పరిశుభ్రత పరిసరాలలో ఉన్నటువంటి చెత్తాచెదారంను తీసివేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్, వార్డెన్ సునీల్ మాట్లాడుతూ....విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా చిన్నతనం నుంచే శుభ్రం చేసుకోవడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్ ఎన్.రమేష్, సురేష్, మండల ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టి, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, పగలు, రాత్రి వేళల్లో వీధుల్లో గస్తి ఏర్పాటు చేస్తున్నామని, అయినప్పటికీ ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దసరా సెలవులు దృష్ట్యా దొంగతనాలు, సీసీ కెమెరాలు మీద ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామాలలోని, పట్టణాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరమని, కొత్త వారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పిల్లలకి సెలవులు ఉండడంతో చాలామంది ప్రయాణాలు చేస్తారని, ఇదే అదునుగా భావించి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారన్నారు. సెలవులో విహారయాత్రలు, తీర్థయాత్రలు, ఊర్లకు వెళ్లేవారు, అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊర్లోకి వెళ్లేవారు ఇంటిని గమనించమని ఇరుగుపొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి, వెళ్లాలన్నారు. సర్కిల్ పరిధిలో నేను సైతం, కమ్యూనిటీ అనే కార్యక్రమాలతో ప్రజలు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, మరికొంత మంది కమ్యూనిటీ సీసీ కెమెరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, సీసీ కెమెరాలతో ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమ కాలనీలు, ఇల్లు, పరిసరాలు, షాపింగ్ మాల్ లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, అదేవిధంగా బయట గేటు కి తాళం వేయకపోవడం మంచిదని తెలిపారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. తాళం చెవిని ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లో పెట్టకూడదన్నారు. అనుమానాస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదని, అపార్ట్మెంట్లలో, కాలనీలలో నమ్మకమైన సెక్యూరిటీగార్డులను, వాచ్మెన్ లను నియమించుకోవాలని సూచించారు. దొంగలు పగటివేళల్లో కాలనీలలో చిరు వ్యాపారాలా, సేల్స్ రిప్రజెంటేటివ్ లా, అడ్రస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తూ, రెక్కీ నిర్వహిస్తారని, అనుమానాస్పద వ్యక్తులు ఉంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇంట్లో బంగారం నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవడం శ్రేయస్కరమని, ఎక్కువ రోజులు ఊర్లోకి వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకోవడం మంచిదని తెలిపారు. వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కల్ని కట్టేయాలని, ఇంట్లో ఎటువంటి శబ్దం వినిపించిన వెంటనే అప్రమత్తం కావాలని, అలసత్వం ప్రదర్శించ వద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, ఎవరైనా కొత్త వాళ్ళు వస్తే ఆరా తీయడం, వారి ఫోన్ నెంబర్లు, వివరాలు సేకరించాలని, దీనితో చోరీలు జరిగే అవకాశాలు నివారించవచ్చునని తెలిపారు. కాలనీవాసులు కమిటీలు వేసుకొని, వాచ్మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి సూచించారు. గస్తి ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని, పోలీస్ స్టేషన్ నెంబరు, వీధుల్లో వచ్చే బ్లూ కోర్టు సిబ్బంది, పెట్రో కార్ పోలీస్ సిబ్బంది నెంబర్లు దగ్గర ఉంచుకోవడం మంచిదన్నారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమన్నారు. కాలనీలలో, గ్రామాల్లో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# హెచ్ఎంఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సింగరేణి కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా హెచ్ఎంఎస్ తలుపులు తెరిచే ఉంటాయని, హెచ్ఎంఎస్ ను బలపరుస్తూ కార్మికులు అధిక సంఖ్యలో హెచ్ఎంఎస్ సభ్యత్వాన్ని తీసుకొని, మీ సమస్య మాది- మా సభ్యత్వం నమోదు మీది అను కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగరేణి మైనర్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ కోరారు. మంగళవారం యూనియన్ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ కృషితోనే పిఎల్ఆర్ బోనస్ డిమాండ్ కు కోలిండియా యాజమాన్యం దిగొచ్చిందని తెలిపారు. సింగరేణి కార్మికుల ప్రతి డిమాండ్ ను ముందుగా తెరపైకి తీసుకువచ్చేది హెచ్ఎంఎస్ అని తెలిపారు. సింగరేణి కార్మిక సంఘాల ఐక్య కూటమితో బొగ్గు గనుల వేలం ప్రక్రియను ముందుగా నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలని పట్టుబట్టి ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో పోరాటం నిర్వహించింది కూటమి కన్వీనర్ రియాజ్ అహ్మద్ సారథ్యంలోనే అని గుర్తు చేశారు. జూన్ లోనే లాభాల వాటా ఇవ్వాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేసిందని, అదేవిధంగా అండర్ గ్రౌండ్ లో సంభవించే మరణాలను గని ప్రమాదాలుగా పరిగణించాలని,ఎన్-1, సర్ఫేస్ పదోన్నతులలో పారదర్శకత పాటించాలని, వెంటిలేషన్ తదితర సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎంఎస్ పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. సెప్టెంబర్ 29న పిఎల్ఆర్ బోనస్ నిర్ణయించే కమిటీలో ఐఎన్టియు స్థానం లేదని, పాల్గొన్న నాలుగు జాతీయ కార్మిక సంఘాలలో ఏఐటీయూసీ, సిఐటియు రెండింటికి సింగరేణి నుండి రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం లేదన్నారు. దీపావళి బోనస్ నిర్ణయాత్మక ప్రక్రియలో సింగరేణి నుండి రాష్ట్రం నుండి జాతీయ సంఘాల నుండి పాల్గొన్నది హెచ్ఎంఎస్, బిఎంఎస్ లు మాత్రమే అని, అందులో కేంద్ర ప్రభుత్వ అనుబంధ యూనియన్ అయిన బిఎంఎస్ నేత యాదగిరి సత్తయ్య యాజమాన్యానికి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితి లేదని, కోలిండియాలో సింగరేణి నుండి జాతీయ కార్మిక సంఘాల తరపున కొట్లాడి, గత సంవత్సరం వచ్చిన 85వేల రూపాయల పిఎల్ఆర్ బోనస్ కన్నా ఈ సంవత్సరం 8750 రూపాయలు అధికంగా 93750 రూపాయలను రియాజ్ అహ్మద్ కృషితోనే సాధించడం జరిగిందని తెలిపారు. సింగరేణి కార్మికులు హెచ్ఎంఎస్ సభ్యత్వాన్ని తీసుకొని, యూనియన్ ను బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్ది సుదర్శన్, చొప్పరి రామస్వామి, సంతోష్, అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

పాలక ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యతమిస్తూ ప్రత్యేక చట్టాలు రూపొందించి, వాటిని అమలు చేయాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం(టిబిఎస్ఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతే కోరారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని టిబిఎస్ఎస్ కార్యాలయంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, విశ్రాంత కార్మికులు లక్కాకుల రాజయ్య,బాబురావు లను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం రాజలింగు మోతే మాట్లాడుతూ, కుటుంబ సంక్షేమానికి సర్వశక్తులు ధారపోసి, తుది దశలో వృద్ధులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, కన్న బిడ్డలు వారిని సరిగ్గా పట్టించుకోవడంలేదని, కన్న బిడ్డలు, సమీప బంధువులు వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురు వృద్ధుల్లో ఒకరు శారీరక, మానసిక,ఆర్థిక,లైంగిక వేధింపులకు గురి అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయన్నారు. వృద్ధుల సంఖ్య పెరిగే కొద్దీ, ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని, తద్వారా దేశాభివృద్ధి సైతం కొంటుపడుతుందన్నారు. వృద్ధులకు ప్రత్యేక చట్టాలు అమలు చేస్తూ, వారికి సరైన వైద్య చికిత్సలు, కౌన్సిలింగ్ అందించడంపై పాలకులు దృష్టి సారించాలని కోరారు. ప్రధానంగా వృద్ధుల కోసం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కొమ్ము శ్రీనివాస్, సంఘం జిల్లా సభ్యులు మాడుగుల కుమార్, లవ కుమార్, వలస శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (2-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/2/2024 6:12 AM Page 4



## కార్మికుల వివరాలు పంపడంలో నిర్లక్ష్యం వహించవద్దు







### స్థానిక అధికారులే బాధ్యత వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించేందుకు సెప్టెంబర్ 28 లోపు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు పంపమని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు వివరాలు పంపడంలో నిర్లక్ష్యం వహించవద్దని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (ఎస్సికేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి మధు లు ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం 2023-24 లో సింగరేణికి వచ్చిన లాభాల్లో పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు సైతం లాభాల బోనస్ 5 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించిన మేరకు సెప్టెంబర్ 28 వరకు కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు పంపమని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఐనప్పటికీ కొంతమంది అధికారులు కార్మికుల వివరాలు పంపకపోవడంతో గడువు పెంచుతూ మరల యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా గనులలో, ఇతర విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పూర్తి వివరాలు పంపడంలో కొంతమంది కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీంతో స్పష్టమైతుందని ఆరోపించారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యం మూలంగా కార్మికులకు నష్టం జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు పంపించడంలో బాధ్యత వహించకపోతే, జరగబోయే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉ ంటుందని తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి పత్రిక బతుకమ్మ





### శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు పూలతో బతుకమ్మలను పేర్చి, పిల్లలతో కలిసి కోలాటంతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ అని, కాకతీయుల కాలంలో జరిగిన యదార్ధ గాథ ఆధారంగా బతుకమ్మ పండుగ ఆచరణలోకి వచ్చిందని తెలిపారు. బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా భావిస్తూ, కాలానుగుణంగా గుమ్మడి పూలు, తంగేడుపూలు, పలు రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మధ్యలో గౌరీ దేవిని పెట్టి, అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, మహిళలను ఒక చోటికి చేర్చి, ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ అని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం ఎం రాజు, ఏజెడ్ఏసి నాగరాజు లు పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్, డీన్ ఎండి ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎర్ర సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించడంతో మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ముందస్తుగా నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినీలు తంగేడు పూలు, గునుగు పూలు, గుమ్మడి పూలతో, గౌరమ్మతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారంతో బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

### చట్టపరమైన నిబంధనలతోనే హైడ్రా పనిచేస్తుంది
### టిఆర్ఎస్ పార్టీ చేసిన లోపాల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు ఇచ్చింది
### హైడ్రా చట్టపరమైన నిబంధనలకు లోబడే పనిచేస్తుంది
### మూసి పారివాహక ప్రాంతంలో ఉన్న పేద ప్రజల ఇంటిపై హైడ్రా ఇప్పటివరకు వెళ్లలేదు
### కేవలం ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారి నుంచి కాపాడడమే లక్ష్యంగా హైదరాబాద్ పనిచేస్తుంది
### 4న మహేష్ కుమార్ గౌడ్ రాక సందర్భంగా భారీ బహిరంగ సభ
### విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

టిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గం శాసనసభ్యుడు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రుణమాఫీ విషయంలో గానీ హైడ్రా విషయంలో గానీ ప్రజలను తక్కువదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సుదర్శన్ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులకు ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్ పార్టీ ఈరోజు ప్రజలకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని కేవలం బ్యాంకుల్లో వివరాలు తప్పుగా ఉన్న వారికి మాత్రమే కాలేదని, బిఆర్ఎస్ తీసుకు వచ్చిన ధరణిలో లోపాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని, వాటన్నింటినీ కూడా కాంగ్రెస్ పార్టీ పరిష్కరించే విధంగా అన్ని బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చిందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రజల కోసం చేసింది ఏమీ లేదని, చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని వారి హయంలో నూతనంగా ఒక మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేదని రైతులకు రుణమాఫీ చేయలేదని ఆయన అన్నారు. అదేవిధంగా హైడ్రా విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కానీ హైడ్రా చట్టపరమైన నిబంధనలకు లోబడే పనిచేస్తుందని, మూసి పరివాహక ప్రాంతంలోని ఏ ఒక్క పేద ప్రజల ఇంటిపై హైడ్రా ఇప్పటివరకు వెళ్లలేదని, కేవలం ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారి నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని మాట్లాడుతున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా గాని, 500లకే గ్యాస్ సిలిండర్ గాని, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం గాని హామీలను నెరవేర్చిందని అన్నారు. కానీ వారు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు చేయని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని, ఇకపై బీ జేపీ నాయకులు మాట్లాడే ముందు వారు ఇచ్చిన హామీలను గు ర్తుంచుకొని ప్రజలకు అవి చేసిన తర్వాతే కాంగ్రెస్ పై మా ట్లాడాలని సుదర్శన్ రెడ్డి బిజెపి నాయకులకు సూచించారు. అ దేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా నిజా మాబాద్ కు చెందిన మహేష్ కుమార్ గౌడ్ నియ మితులయ్యారు ఈ నెల 4వ తేదీన నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా పాత కలెక్టర్ గ్రౌండ్ లో నిర్వహించే బారి బహి రంగ సభలో అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బీన్ హంధాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, వేణు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి యాజమాన్యం ఏరియాలో వాల్ ఆపరేటర్లకు, పంపు డ్రైవర్లకు ఎన్-1 తొలగించి, పండుగ వేళల్లో విధులు కల్పించి, నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని ఏరియా జిఎం జి దేవేందర్ ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు మంగళవారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సివిల్ విభాగంలో పిహెచ్డి లు వచ్చినప్పుడు ఏరియాలో కార్మికుల కాలనీలో త్రాగు నీరు రాక కార్మిక కుటుంబాలు పండుగ వేళల్లో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వాల్ ఆపరేటర్లు, పంపు డ్రైవర్లను ఎన్-1 చేయడంతో పండుగ వేళల్లో హాలిడే పిహెచ్డి మాస్టర్ ఇవ్వకపోవడం వల్ల పండుగ వేళలో పంపులు రాక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం పండుగ వేళ నీటి సరఫరాకు ఆటకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన మండపం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ఎన్ఎస్పి క్వార్టర్స్ లో కనకదుర్గ అమ్మవారి వి గ్రహ ప్రతిష్టకు మండపాలు ముస్తాబైనాయి. సంస్కృతి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

## స్మార్ట్ కార్డుల ప్రక్రియ

### (రేషన్ కార్డ్) పైలెట్ ప్రాజెక్టు గా సీతం పేట గ్రామం ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలోని సీతంపేట గ్రామాన్ని (రేషన్ కార్డు స్మార్ట్ కార్డుల ప్రక్రియను) పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు సీతంపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలుపుతున్నా సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు. ఈ నెల 03-10-2024 నుంచి 7వ తారీకు వరకు సీతంపేట గ్రామంలోని ప్రతి ఇంటికి అధికారులు వచ్చి సర్వే చేయనున్నారు. కావున ప్రతి ఒక్కరు ఇంటి దగ్గర ఉండి. అధికారులకుసహకరించగలరని ఆయన కోరారు.

## టిఎన్జిఓ ఎస్ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తదితర డిపార్ట్మెంట్ల ఉద్యోగులను టి ఎన్ జి ఓ ఎస్ లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ టీఎన్జీవోస్ సభ్యులు శ్రీనివాస్ , శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రజాక్, చిట్టంపల్లి రవి, తదితరులు, పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

నిజామాబాదు పట్టణంలోని ఎస్సీ ఎస్ డి ఎఫ్ 4 కోట్ల 50 లక్షల రూపాయలతో నిజామాబాదు - వర్ని రోడ్డు, 6కోట్ల రూపాయలతో నిజామాబాదు - నర్సి రోడ్డు కు శంకుస్థాపన చేసి ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు , నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్ , నగర మేయర్ నీతూ కిరణ్ , మాజీ ఏమ్మెల్సీ ఆకుల లలిత , అధికారులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మలను అందంగాతయారుచేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిళా టీచర్లు కోలాలతో నృత్యాలుచేస్తూసందడిచేశారు. ఈకార్యక్రమలోప్రధానోపాధ్యాయులు గోపి, అయ్యాల సంతోష్, చైతన్య, మౌనిక, తదితరులు, పాల్గొన్నారు.

## స్పార్క్ మైండ్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ లో గల స్పార్క్ మైండ్ స్కూల్, అక్షర స్కూల్ , హన్మాజీపేట్ లో గల సన్ రైస్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించిన స్కూలు యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు . స్కూల్ యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ట్రస్మా అధ్యక్షులు పాశం రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకొనిఅందరూసుఖశాంతులతో ఉండాలని కోరారు.

TIMES OF VARTHA (2-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/2/2024 6:12 AM Page 5



## హైడ్రా తరహాలో ముందుగా విద్యారంగా సమస్యలను పరిక్షించండి




**ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘం నాయకులు మావూరం శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

రోజు రోజుకి రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో సమస్యలు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు ఎక్కడికి అక్కడ గురుకులాలలో విద్యార్థినులను ఏ మాత్రం పట్టించుకోని సిబ్బంది నిన్నటి రోజున మాదాపూర్ లోని శ్రీ చైతన్య లాంటి హాస్టల్స్ లో విద్యార్థులకు సరిపడ గదులు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్యను అందించలేకపోవడం అనేది చాలా బాధాకరమని ఈ సందర్భంగా తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు రంగ హాస్టళ్ళతో కూడిన కార్పొరేట్ కళాశాలలు కానీ పాఠశాలలు గాని నాణ్యమైన భోజనం అందించకుండా అధిక ఫీజులకు పాల్పడుతున్నటువంటి ఆయా కళాశాలను పాఠశాలల పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని, అలాగే ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు వారి కాస్మోటిక్ చార్జెస్ ను, అలాగే మెస్ బిల్లులను పెంచుతూ గత కొంతకాలంగా ఆగిపోయిన ఇంటర్ కాలేజీల స్కాలర్షిప్లా నిధులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ని ఆయన కోరడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డి ఆడిన ఈ మైదానాన్ని శాశ్వత సౌకర్యాలతో ఏర్పాటు చేస్తాం







**షబ్బీర్ అలీ ప్రోద్బలంతో ఆయన మాట తీసే ప్రసక్తే లేదు**

**అధికారం ఉన్నా లేకున్నా ఇక్కడ స్టేడియం నిర్మించి తీరుతాం**

**రూ. 9.5 కోట్ల అంచనాతో వీలైనంతవరకు 8 లేన్ ల ట్రాక్ కోసమే ప్రయత్నాలు**

**10 సంవత్సరాల స్థానిక క్రీడాకారుల పోరాట ఫలితమే ఇక్కడ స్టేడియం నిర్మాణం**

**తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పిసిసి అధ్యక్షునిగా ఉన్న రోజుల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈ మైదానంలోనే ఫుట్బాల్ ఆడారని, అదే గుర్తుగా ఈ డి ఎస్ ఏ మైదానాన్ని శాశ్వత సౌకర్యాలతో స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్మించ తలపెట్టిన అథ్లెటిక్స్ ట్రాక్, స్టేడియం నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో స్థానిక క్రీడాకారులు, క్రీడాభిమానులు ఈ మైదానాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఎన్నో పోరాటాలు చేశారని వారిని అభినందించారు. వారి పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న ఆసక్తి మేరకు అనుకున్న రీతిలో స్టేడియం నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రతిపాదనతో పాటు ఆయన ప్రోద్బలంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఆయనను ఒప్పించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఏది ఏమైనప్పటికి ఇక్కడ స్టేడియం నిర్మించాల్సిందేనని షబ్బీర్ అలీ పట్టు పట్టడంతో ఆయన ఆకాంక్ష మేరకు ఈ కార్యాచరణ వేగవంతంగా ముందుకెళుతున్నారు. క్రీడల కోసం కేటాయించిన స్థలాన్ని కేవలం క్రీడలకే వినియోగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ స్టేడియం నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర క్రీడ అథారిటీ లేదా ఖేలో ఇండియా నిధులు కానీ ముఖ్యమంత్రి నిధులనుంచైనా కేటాయించేందుకు అన్ని నిధులు మన చేతిలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏది సరైనదో నిర్ణయించాలని సూచించారు. ఇక్కడ 8 లేన్ల అథ్లెటిక్స్ ట్రాక్ అనుకూలిస్తే వెంటనే నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అయితే ఈ నిర్మాణం కోసం చుట్టుప్రక్కల ఎటువంటి అభ్యంతరకరమైన పరిస్థితులు లేకుండా ఎవరికి ఇబ్బందికరంగా ఉండకుండా అందరి సౌలభ్యం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఈ విషయంలో సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నివేదిక ప్రకారం 8 లేన్ ల ట్రాక్ అనుకూలంగా లేదని తెలపడంతో ప్రత్యామ్నయ ఏర్పాట్లను చేయాలని సూచించారు. అయితే అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణంతో పాటు మధ్యలో ఫుట్బాల్ ఇతర క్రీడలను ఆడుకునే విధంగా, పచ్చదనంతో కూడిన గార్డెన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. దీనికి తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సానుకూలంగా ఉందన్నారు. సుమారు రూ.9.5 కోట్ల అంచనాతో నిర్మించ తలపెట్టిన ఈ స్టేడియంలో శాశ్వత సౌకర్యాలతో అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన మాటిచ్చారు. అనంతరం పాత కలెక్టరేట్ భవన మైదానాన్ని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తవత్సలం, నరాల రత్నాకర్, రాంభూపాల్, డి వై ఎస్ ఓ ముత్తన్న మొహమ్మద్ కైసర్, ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జావిద్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అన్నదమ్ములకు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు

**అన్న రనేందర్ రెడ్డి ఎస్ జి టి, తమ్ముడు రాకేష్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఒకే కుటుంబంలోని ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు. నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన ఏరా రామచందర్, సుజాత దంపతులకు ఇద్దరు సంతానం. వారిలో పెద్ద కుమారుడు రనేందర్ రెడ్డి, చిన్న కుమారుడు రాకేష్ రెడ్డి. పదవ తరగతి వరకు వీరిద్దరూ ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యనభ్యసించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుకున్నారు. ఆ తర్వాత పెద్ద కుమారుడైన రవీందర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో దూరవిద్య ద్వారా డిగ్రీ పూర్తి చేశారు. అంతకుముందు కరీంనగర్ లోని సూర్య ఇన్స్టిట్యూట్లో టిటిసి పూర్తి చేశాడు. ఈయన ఉద్యోగాల వేటలో ఇదివరకు రైల్వే డిపార్ట్మెంట్లో గ్రూప్ డి అర్హత సాధించాడు. అంతేకాకుండా ప్రస్తుతం జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత డీఎస్సీలో ఎస్జిటి జిల్లా స్థాయిలో 242 ర్యాంకు సాధించి ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నాడు. అదేవిధంగా చిన్న కుమారుడు రాకేష్ రెడ్డి ఇంటర్మీడియట్ తర్వాత ఎస్ వి ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. అనంతరం 2018 సంవత్సరంలో హైదరాబాదులోని దోమలగూడలో గల గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యాయామ విద్య కళాశాలలో బిపేడ్ కోర్స్ పూర్తి చేశాడు. మూడు పీడీ పోస్టులలో తెలుగు మీడియం లో 66.50 తో అర్హత సాధించగా, బి పేడ్ లో రెండు ఉద్యోగాలు ఉండగా ఇంగ్లీష్ మీడియం కోటాలో రాకేష్ 61.50 తో అర్హత సాధించాడు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడం పట్ల ఆ గ్రామ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కన్న తల్లిదండ్రుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి.

## ఎస్సీ రిజర్వేషన్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులలో మాదిగలకు ప్రథమ స్థానం కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు భూమయ్య మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ




కామారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ రిజర్వేషన్లు నామినేట్ పోస్టుల్లో మాదిగలకు జనాభా ప్రతిపాదికన వచ్చే విధంగాఎమ్మెల్యేలు ,రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ అలీ బిక్కునూరు మండలంలో ఎస్సీ రిజర్వేషన్లో.బాన్సువాడ.వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గం లో కోటగిరి మండల కేంద్రము ఎస్సీ రిజర్వేషన్లు , జుక్కల్ నియోజకవర్గంలో మద్నూర్ మండల కేంద్రము ఎస్సీ రిజర్వేషన్లు ఉన్న నామినేట్ పోస్ట్ గురించి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కి ప్రత్యేకంగా రిజర్వేషన్ లో గతంలో పోల్చుకుంటే ఎస్సీ రిజర్వేషన్లు ఉన్నటువంటి మాదిగ జనాభా నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నటువంటి మాదిగ జాతిలో నామినేట్ పోస్ట్ ఇంతవరకు దక్కలేదు. అందుకని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి ఉన్నటువంటి వారికి లేదా ఉద్యమకారులకు మాదిగ జాతిలో ఇస్తే బాగుంటుంది అని సూచించడం జరుగుతుంది. గతం లో చూసుకున్నట్లయితే ఇంతవరకు మాదిగలు ఏ నామినేషన్ పోస్టులు లో లేరు. ఎంపీటీసీలలో, గ్రామ సర్పంచులలో అన్యాయం జరిగిందని తమరి ముందు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. జనాభా దా మాషా.ప్రకారంగా ఇవ్వాలని కోరుతున్నాం. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఎన్నో సంవత్సరాలుదాటిపోతున్న ఎస్సీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మాదిరిగా ఉంది. ఇప్పటికైనా పై స్థాయిలో అధికారంలో ఉన్న నాయకులు, అర్థం చేసుకొని, గమనించి, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ స్థానంలో మాదిగలకు సరైన న్యాయం చేయాలని పత్రిక ముఖంగా కోరుతున్నాం అని ఆయన పేర్కొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

**కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుంచి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9న స్క్రూటినీ జరిపి, 10వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కాగా, సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుంచి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు. కాగా, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్




టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని గాంధీచౌక్లో గాంధీ జయంతి వేడుకలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ స్థానిక నాయకులతో కలిసిపరిశీలించారు.ఆధునికరిస్తున్న గాంధీ విగ్రహ వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మహాత్మ గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు నార్ల సురేష్, నార్ల ఉదయ్ కుమార్ ,అలీముద్దీన్ బాబా, రాజు తదితరులు, పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు.బోధన్ పట్టణంలో ఆటో యూనియన్ నాయకులతో పాటు ఆటో డ్రైవర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ధరించాలని,ఆటోలకు తప్పని సరి టాప్ నెంబర్లు ఉండేలా చూసుకోవాలి సూచించారు.పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని అలా తీసుకువెళ్తే చట్టపరంగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు, నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్లు తప్పకుండా తీసుకోవాలన్నారు.నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు, యజమానులు,డ్రైవర్లు పాల్గొన్నారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - పీట్లం



పిట్ల మండల కేంద్రంలోని స్థానిక బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం రోజున బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలోనే విద్యార్థులు, ఉపాధ్యాయులు రకరకాల రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి కోల్వాటాలతో ఉత్సాహంగా ఆడి సందడి చేశారు అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి బ్లూబెల్స్ యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-10-2024


# రాష్ట్రస్థాయికి ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ జట్లు ఖరారు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్రం హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు బాలుర టీఎస్డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ ఆర్మూర్ లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సీనియర్ మేన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుంచి మెన్ విభాగంలో 50, ఉమెన్ విభాగంలో 30 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 9 నుంచి 11 వరకు రంగారెడ్డి జిల్లాలో జరగబోయే 53వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపిక ప్రక్రియలను నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్ ఆధ్వర్యంలో పిఈటి లు సంజీవ్, రాజేందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్, ఫిజికల్ డైరెక్టర్ పి ఈ టి లు భాగ్య, అనూష, ఉపాధ్యాయ బృందం, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎడపల్లి సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 14 వార్షికోత్సవ వేడుకలు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. ఈమేరకు నాయకులతో కలిసి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం సాయిబాబా ఆలయం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ నిర్వహిస్తున్న సామాజిక సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. ఆయన సేవలకు గాను ఆయనను కొనియాడారు. ఎడపల్లి శివారులో గల తెలంగాణా రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులకు నిర్మాణానికి వెంకటేశ్వర్ శర్మ చేసిన పెద్దఎత్తున ఆర్థిక సాయం మరువలేనిది అని పొగిడారు. ఆయన మునుముందు ఇంకా మరెన్నోఉత్తమ సేవలు అందించాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్, జిల్లా నాయకులు అరికెల నర్సారెడ్డి, మాజి జడ్పి వైస్ చైర్మన్ రజితయాదవ్, బిల్లా రామ్మోహన్, శంకర్ నాయుడు, ఎల్లయ్యయాదవ్, బంజకామప్ప, భాస్కర్, నాయకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో అక్కతమ్ముళ్ల ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణా లోని నిర్మల్ జిల్లాలో గత నెల 29,30 తేదీల్లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జమ్లం చిన్నారులు విశేష ప్రతిభ కనబరిచారు. ఓపెన్ చాంపియన్‌షిప్ లో సీనియర్ మాస్టర్ ఎంఏ సలీం బృందం బోధన్ నుంచి పోటీల్లో పాల్గొన్నారు. బోధన్ లోని ఇందూర్ మోడల్ స్కూల్లో చదువుతున్న జమ్లం గ్రామానికి చెందిన విద్యార్థులు 9సంవత్సరాల పల్లెపోషి అవంతిక, 8సంవత్సరాల పల్లెపోషి అరుష్ అక్కతమ్ముళ్లులు షెన్సాయ్ చుక్క ధర్మరాజు మెమోరియల్ నేషనల్ చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచారు. జనవరిలో ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అక్కాతమ్ముళ్ళు విశేష ప్రతిభ కనబరిచారు. గ్రాండ్ చాంపియన్ కప్పు బంగారు పతకాలను సాధించారు. అంతేకాకుండా మొదటి జెకెఎస్ సౌత్ ఏషియా కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రతిభ కనబర్చడంతో జూన్ లో నార్వేలో జరిగిన కరాటే పోటీలకు సైతం ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అక్కతమ్ముళ్లను వారి తల్లిదండ్రులను అభినందించారు.




# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ బెస్ట్ స్పీకర్‌గా వినోద్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ బెస్ట్ స్పీకర్ గా ఎడపల్లి మండలం ఏ ఆర్ పి క్యాంప్ గ్రామానికి చెందిన పాపాగౌని వినోద్ కుమార్ గౌడ్ ఎంపికయ్యారు. మోటివేషనల్ స్పీకర్ గా ట్రైనర్ గా తన అద్భుతమైన ప్రతిభను కనబరిచి నందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఆయనకు సర్టిఫికెట్ జారీ చేసింది. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 45 రోజులపాటు ఆన్లైన్లో క్లాసిక్ విని రెండు రోజులపాటు హైదరాబాద్లో మినర్వా గ్రౌండ్ హొటల్లో జరిగినటువంటి ఆన్లైన్ క్లాసుల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు గాను వినోద్ కుమార్ కు ప్రముఖ సినీనటుడు కేవీ ప్రదీప్ గారి చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్ గా ట్రైనర్ గా సర్టిఫికెట్ ను అందుకున్నాడు. ఇందుకు సహకరించినటువంటి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాస్, ఇంచార్జ్ సంతోష్ కుమార్, మెంటర్ అన్నపూర్ణ, రవికుమార్, మమత, స్వాతిలకు కృతజ్ఞతలు తెలియజేశారు

# సాలురా మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

త్వరలో సోయా,వరి పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాలురా మండలంలోని ఖాజాపూర్, హుంస, మంధర్నా గ్రామాల్లో పర్యటించారు. సోయా,వరి పండించిన రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు. త్వరలో సోయా,వరి పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ కాని రైతులకు త్వరలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. చెరుకు పండించేందుకు రైతులు ముందుకు వస్తే షుగర్ ఫ్యాక్టరిని ప్రారంభిస్తామన్నారు. మంధర్నా గ్రామంలో ప్రభుత్వ భూమిలో పంట పండించుకుంటున్న పేదలకు త్వరలో సర్వే చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్, సాలురా తహసీల్దార్ శశిభూషన్, ఏవో సుజాత, నాయకులు గంగశంకర్, నరేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, దామోదర్, మందర్న రవి, ఖాజాపూర్ అశోక్, అల్లె జనార్ధన్, రమేష్ ,అర్జున్ ,మాజీ ఎంపీటీసీ గంగారం, సమీశంకర్, శివకుమార్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# గోశాల గోవులు దొంగిలించే ప్రయత్నం



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర గోశాలలో గోవులను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించడంతో స్థానికులు అడ్డుకున్నారు. సోమవారం అర్ధరాత్రి వీధి దీపాలు ఆఫ్ చేసి మూడు గోవులకు మత్తు మందు ఇచ్చి తరలించే ప్రయత్నం చేసే సమయంలో చుట్టూ పక్కల వారు మేలుకొనడంతో దుండగులు పరారయ్యారు. మంగళవారం తెల్లవారుజామున గోశాల నిర్వాహకులు పశు వైద్యులను పిలిపించి గోవులకు వైద్యం చేయించారు.

# చిన్నపూర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

విద్యార్థులు మాక్లూర్ మండల చిన్నపూర్ జిల్లారిషత్ఉన్నత పాఠశాలలో, విద్యార్థులు అధ్యాపకులతో కలిసి బతుకమ్మ సంబరాలు జరుకొన్నారు. విద్యార్థినులంతా రకరకాల రంగుల పూలతోపతు కమ్మలను పేర్చి, పతుకమ్మ పండుగ జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ, తెలంగాణా సాంప్రదాయ పండుగ ఈ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణా ఆడపడుచులు తంగేడు పువ్వు, గునుకపువ్వు, బంతి, చేమంతి పువ్వులతో బతుకమ్మను పేర్చి సంస్కృతి సంప్రదాయంగా జరుపుకొనే పండుగ అని అన్నారు. విద్యార్థులు ముందుండి తెలంగాణా సంప్రదాయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో, ఈయనతోపాటు ఉపాధ్యాయులు సుదర్శన్, రవీందర్ రాజు, వనిత, శారద, కెవి. రమణాచారి, రామకృష్ణ రెడ్డి, బి ప్రవీణ్, సురేందర్, సద్గున, సునంద, రాజశేఖర్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయ సాయి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మ తయారు చేశారు. కన్నుల పండుగ పాఠశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్రాంత ఉపాధ్యాయురాలు సామాజిక సేవ కార్యకర్త సరోజిని దేవిని శాలువాతో సత్కరించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దామోదర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రపంచంలోని ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పూలను ఆరాధించే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ప్రజలు బతుకమ్మ వేడుకలను దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సభస్థలిని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల



టైమ్స్ ఆఫ్ వార్త–నిజామాబాద్ సిటీ

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమింపబడిన తర్వాత మొదటిసారి నిజామాబాద్ జిల్లాకు వస్తున్న సందర్భంగా అక్టోబర్ 4న పాత కలెక్టర్ గ్రౌండ్ లో బహిరంగ సభ స్థలి ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఎసిపి రాజ వెంకట్ రెడ్డి తో కలిసి సభస్థలిని పరిశీలించారు. వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దయాకర్ గౌడ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలికి రావడానికి మార్గాన్ని సభకు వచ్చిన ముఖ్య అతిథులు తమ వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ స్థలాన్ని, వచ్చిన కార్యకర్తలు, ప్రజలు కూర్చోవడానికి, వారి వాహనాలకు స్థలాన్ని పరిశీలించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-10-2024


# ఎడపల్లి మండలంలోని పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి రకరకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి నూతన వస్త్రాలు ధరించిన విద్యార్థినిలు బతుకమ్మ ఆటలు ఆడారు. అలాగే జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ పాఠశాల, ఎడపల్లిలోని మాధవి,వాగ్దేవి పాఠశాలలో విద్యార్థుల తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి ఆకర్షణీయంగా తయారు చేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువు రు ఉపాధ్యాయినిలు మాట్లాడుతూ... తమ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తున్నా యని ఈనెల 2నుండి దసరా సెలవులు ప్రారంభం అవుతున్న దృష్ట్యా ముందుగానే బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయునులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయప్రాంగణంలోమంగళవారం నాడు సామూహిక కుంకుమార్చన మహోత్సవాన్నిఘనంగానిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత లతో అభిషేకా లు చేపట్టి అందంగా ముస్తాబు చేసి, ధూప, దీప, నైవేద్యాలతో పాటు తీర్థ, ప్రసాదాలను సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం పాత బాలకృష్ణ గుప్తా వారి ఆర్థిక సౌజన్యంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, పాల్గొన్నారు.

## మాత శిశు ఆసుపత్రిలో రోగుల సౌలభ్యం కొరకు వేస్తున్న రేకుల షెడ్డు నిర్మాణ పనులను



### పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ ఏరియా ఆసుపత్రి పునర్నిర్మాణం జరుగుతున్న సందర్భంగా ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే పేషంట్లను తాత్కాలికంగా మాత శిశు ఆసుపత్రిలో చికిత్స కోసం ఏర్పాట్లను చేశారు. అక్కడ రోజురోజుకు పేషంట్లు ఎక్కువ రావడం మూలన ఇబ్బందులకు గురిఅవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బలరాజ్ పేషంట్ల సౌలభ్యం కొరకు తాత్కాలిక రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టాలనిఆదేశించారు. అట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించడంజరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏజస్,నార్ల సురేష్, కోఆప్షన్ బాబా,హాకీమ్ నార్ల ఉదయ్,బోడ భాస్కర్, కొనపూర్ గంగాధర్ తదితరులున్నారు.

# లయోల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని లయోల పాఠశాల ఆవరణలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేకంగా రంగు రంగు పూలను తీసుకు వచ్చి బతుకమ్మలను తయారు చేసి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.విద్యార్థులు నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి చిహ్నం అని, ఈ సందర్భంగా విద్యార్థులందరికీ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.తెలంగాణ సాంప్రదాయ పండుగలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని,ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జులు దేవోల్లా శంకర్, గంగామణి,ఉపాధ్యాయ బృందం,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివని బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయం బస్తి దవాఖాన డాక్టర్లు స్వాతి,సైముల్ల, ఆరోగ్యఅధికారిదాయనందు,సిస్టర్లు,స్వప్న,అంజలి,మమత అధ్వర్యం లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ కార్మికులకు హెల్త్ చెక్ అప్ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ కార్మికుల సేవల వల్లనే బాన్సువాడ ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని అన్నారు. హెల్త్ చెక్ అప్ లో కార్మికులకు ఆరోగ్య సమస్య లు ఉంటే హైదరాబాద్ నగరం లో కూడా చికిత్స అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎజాజ్, కౌన్సిలర్లు కిరణ్, వెంకటేష్, హకీమ్, అలిమొద్దిన్ బాబా,శ్రీనివాస్,నార్ల ఉదయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ హనుమాండ్లు, సతీష్ పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలోమంగళవారం నాడు ముందస్తు బతుకమ్మ సంబరాలుఘనంగానిర్వహించారు. విద్యార్థిని లు బతుకమ్మ ఆటపాట ల లో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పోషకులు, ఆచార్యులు, మాతాజీల బృందం ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు పొందిన ఎడపల్లి గురుకుల విద్యార్థిని

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థిని నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో ఎంబిబిఎస్ ములుగు ప్రభుత్వ కళాశాలలో సీటును సాధించింది. కోటగిరి మండల కేంద్రానికి చెందిన కాంబ్లే నికిత తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ పూర్తి చేసి నీట్ పరీక్షను రాయగా ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించడంతో ఆమెకు ములుగు జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోఎంబిబిఎస్ సీటును పొందింది.ఈ సందర్భంగా బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ గంగాశంకర్, ఉపాధ్యాయ బృందం నికితను అభినందించి సన్మానించారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ గంగాశంకర్ మాట్లాడుతూ... పేద విద్యార్థిని అయిన నికిత గురుకుల కళాశాలలో విద్యనభ్యసించి మంచి ప్రతిభ కనబరిచిందని కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.ఎంబీబీఎస్ లో సీటు సాధించి అటు తల్లిదండ్రులకు ఇటు గురుకుల కళాశాలకు పేరును తెచ్చిందని అన్నారు.నికిత మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.

## డీఎస్సీ 2024 లో జిల్లా స్థాయి 3 వ రాంకర్ సమీరా కు హృదయ పూర్వకశుభాభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని బండా గల్లి కాలానికి చెందిన అబ్దుల్ ఖాదర్ పి ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ లో గతంలో డ్రైవర్ గా పని చేశారు. పేద కుటుంబం వారిది అయిన ముగ్గురు అమ్మాయిలను తన స్థాయి కి మించి ఉన్నత చదువులు చదివించి వారి బంగారు భవిషత్తు కోసం బాటలు వేశారు. అబ్దుల్ ఖాదర్ దంపతులు . వారి స్వస్థలం ఇబ్రహీం పేట్ గ్రామం. వారి కలలు నిజం చేస్తూ మట్టిలో మాణిక్యం లా ఎస్ జి టి ( సెకండరీ గ్రేడ్ టీచర్)ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. రాష్ట్ర స్థాయి లో 104 వ రాంక్ (76.43 మార్కులు ) ఇబ్రహీం పేట్ మాజీ వార్డ్ సభ్యులు మొహమ్మద్ సమద్ అన్న కూతురు కూడా సమీరా. సమీరా డీఎస్సీ 2024 లో జిల్లా స్థాయిలో 3 వ రాంక్ సాధించ డం మన అందరికి గర్వ కారణం. సమీరా చిన్నప్పటి నుండి చదువులో చురుకు మెరిట్ స్టూడెంట్. సమీరా ఎలాంటి కోచింగ్ తిసుకో కుండా స్వంత ప్రిపరేషన్ తో డీఎస్సీ లో జిల్లా స్థాయిలో3 వ రాంక్ సాధించ డం మన అందరికి మన బాన్సువాడ కు గర్వ కారణం. ఈ శుభ సందర్భంగా అబ్దుల్ ఖాదర్ కి కుమారి సమీరా కు హార్దిక అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్వాడ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం స్వచ్ భారత్ మహోత్సవాన్ని నిర్వహించారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి టీఎస్ సి భార్గవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, ఖలీల్ న్యాయవాదులు, కోర్టు పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భూషణ్ రెడ్డి, రమాకాంత్రావు, రామ్ రెడ్డి, మొగులయ్య, సయ్యద్ హమీద్, కోర్టు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## సాట్స్ చైర్మన్ ను సన్మానించిన హ్యాండ్ బాల్ అసోసియేషన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డిని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ ఆధ్వర్యంలో చైర్మన్ ను గజమాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. రాష్ట్రంలో క్రీడారంగా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ ముత్తన్న, కాంగ్రెస్ నాయకులు రామర్తి గోపి, భక్తవత్సలం, కైసర్, మహమ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-10-2024


# మీకోసం మేము సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆర్థిక ఇబ్బందులున్న వారికి,నిరుపేదలకు సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు మీకోసం మేము అనే సేవా సంస్థను ప్రారంభించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆసంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య పేర్కొన్నాడు. మంగళవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన నీలం సాయిలు (శివాజీ) అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందాడు. బీద కుటుంబానికి చెందిన వారు దినసరి కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. నీలం సాయిలు మృతి చెందాడనే సమాచారంను గ్రామానికి చెందిన పెద్దలు తెలపడంతో మీ కోసం మేము సేవా సంస్థ రూ. 10వేలను అంత్యక్రియల కోసం కుటుంబీకులకు అందించారు.ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య మాట్లాడుతూ...పేదలకు, బాధితులకు సహాయం అందించేందుకు తమసంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని,సమాచారం అందిస్తే సహాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయిలు,సంతోష్, మన్నే గంగాధర్, గ్రామపెద్దలు పోశెట్టి, అంజన్న, లింగన్న,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ మంచినీటి సహాయకుడిగ ప్రశంస పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ గ్రామ మంచినీటి సహయకుడిగా పని చేస్తున్నఉషన్న, ప్రశంస పత్రం అందుకు న్నారు.మాక్లూర్ గ్రామ పంచాయతీలో వాటర్ మెన్ గా పనిచేస్తున్న ఉషన్న గతనాలుగు రోజు లుజరుతున్న శిక్షణ శిబిరంలో, మాక్లూర్ అభివృద్ధి అధికారి సంకెత్ కుమార్ (ట్రేని ఐ ఎ ఎస్)చే తుల మీదుగా మెషిన్ భగీరథ మంచినీటి సరఫరా సహాయకునికి ప్రశంస పత్రాన్ని అందుకొన్నారు.

# నవ్యభారతి స్కూల్ కు జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్





## అభినందించిన సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ టోర్నీలో నవ్యభారతి గ్లోబల్ స్కూల్ జట్టు హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకుంది. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ టోర్నీలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో నుంచి సుమారు 16 జట్లు పాల్గొన్నాయి. ఇందులో భాగంగా ఫైనల్ మ్యాచ్ లో కామారెడ్డి వర్సెస్ నవ్యభారతి గ్లోబల్ స్కూల్ జట్లు తలపడ్డాయి. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో నవ్యభారతి జట్టు 1 - 4 గోల్ ల తేడాతో ఏకపక్ష విజయం సాధించి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి జట్టు సభ్యులను అభినందించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి హ్యాండ్ బాల్ ఆడి అందరిని జపరిచారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ ముత్తన్న, హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ, కాంగ్రెస్ నాయకులు భక్తవత్సలం, రామర్తి గోపి, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఎన్ జీఎస్ కోచ్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు అమ్దాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు అమ్దాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సునీత తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఆ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన వారిలో తులసి, సింధు, కావేరి, స్రవంతి, వైష్ణవి గోల్డ్ మెడల్స్ సాధించగా కావ్య సిల్వర్ మెడల్, భూమిక, శ్రావ్య, నందిని, సంజన వీరు బ్రాంజ్ మెడల్ సాధించారు. దీంతో ఈనెల 3 నుంచి 5 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్య కుమార్, పాఠశాల సిబ్బంది విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ ను అభినందించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తు సత్వరం పరిశీలించండి.**

**ప్రయోగాత్మక డిజిటల్ సర్వే ఈనెల10లోగా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపండి**

**కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశం**

**కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళ వారం రాష్ట్ర రెవిడి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ శాంత కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/ డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. అంతేగాక ప్రతి ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సేకరించి సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని వారు కోరారు. 9న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు ఆదేశించారు. సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారన్నారు. భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ , జిల్లా రెవిన్యూ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద,మునిసిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ పై అభ్యంతరకర పోస్టులను నిరసిస్తూ దిష్టిబొమ్మలు దగ్ధం..

**శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్,కేటీఆర్,హరీష్‌ల దిష్టిబొమ్మలు దగ్ధం**

**ఫోటోలపై మహిళలు చెప్పుతో కొడుతూ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు**





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాష్ట్ర దేవాదాశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పై బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, టి. హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ కు రఘునందన్ రావు (బీజేపీ ఎంపీ మెదక్ )మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ కోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి బలుపు మాటలు మాట్లాడి ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రేష్మ, 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, లక్ష్మీనారాయణ, నల్లికాంత్, రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, మారుతి, యమునా,సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# పలు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు






టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఫాతిమా హై స్కూల్, మరియు కృష్ణవేణి హై స్కూల్ లలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగాహౌ పాఠశాలల ప్రిన్సిపాళ్లుహౌమాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ అని, తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు.తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీక, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అన్నారు. అంతకుముందు విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి కళాశాల ఆవరణంలో బతుకమ్మ పాటల మధ్య ఆడి పాడారు. అమ్మాయిల ఆటపాటలతో పాఠశాలల్లోహౌ కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్స్ సంజీవ్ కుమార్, దామెర శ్రీనివాస్, ఆంటోనీ,నగేష్ మరియు ఉపాధ్యాయులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా రవిసింగ్..

**కార్మికుడు సుమ కుమార్‌కు రావాల్సిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరా బాద్ హైటెక్ సిటీ పరిధిలోనీ ఇండస్ట్రీ ఏరియా "కేఏసి ప్రైవేట్ లిమిటెడ్"కంపెనీలో సుమ కుమార్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... కంపెనీ యజమాన్యం కార్మికుడికి చెప్పకుండా డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... సుమ కుమార్ కార్మికునికి రావలసిన వేతనం ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కార్మికునికి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికుడికి జరిగిన అన్యాయం చెప్పుకున్నాడు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, కేఈసి ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో కార్మికునికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికుడు సుమ కుమార్ కు రావాల్సిన ఒక్కనెల వేతనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు సుమా కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మ కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (2-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/2/2024 6:12 AM Page 9



## వివేకానంద నగర్ డివిజన్ సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ కాటా ఆమ్రపాలిని కలసి వినతి

### కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీ డివిజన్లో ముఖ్యంగా స్ట్రీట్ లైట్స్ రిపేర్లు చాలా ఉన్నాయని డివిజన్లో అమర్చిన లైట్లలో 25-30% సీట్ లైట్స్ కానీ టైమర్స్ కానీ పనిచేయటం లేవని అలాగే పాడైపోయిన రోడ్లలో సిమెంట్ రోడ్లు, వినాయక పార్క్ వివేకానంద కాలనీ, ఎస్ రాజు నగర్ కాలనీ లలో ఓపెన్ జిమ్ము మంజూరు చేయమని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తోటి కార్పొరేటర్లతో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ కాటా ఆమ్రపాలి కి వినతి పత్రం ఇచ్చిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.కమిషనర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు...

## హైడ్రా విషయంలో ప్రజలు తిరగబడితే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టిన గతే, ప్రభుత్వానికి పడుతుంది

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




హైడ్రా న్యాయస్థానాల నిర్ణయాలను చట్టాలను సైతం గౌరవించని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో హైడ్రా పేద ప్రజల జోలికి వస్తే సహించేది లేదని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని బోయిన్ చెరువు ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరిజన బస్తికి చెందిన పేద ప్రజలు తమ నివాసాలను కూల్చివేస్తారన్న భయాందోళన వ్యక్తం చేయగా ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని చెరువుల పూర్తి సమగ్ర సమాచారాన్ని తనకు అధికారులు అందజేయాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే రాజకీయ నాయకుల పై ఘాటైన విమర్శలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ భయపడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్ , మక్కాల నర్సింగ్, ఇజాజ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన ప్రజారోగ్య సంచాలకులు డా. రవీంద్రనాయక్

టైమ్స్ఆఫ్ వార్త-షెర్లింగంపల్లి:



ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్రనాయక్ షెర్లింగంపల్లి కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రి నిర్వహణపై, సమస్యలపై పలు సూచనలు చేశారు. జ్వర పీడితుల అడ్మిషన్లు, కొనసాగుతున్న చికిత్సలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, మౌలిక సదుపాయాలు, ఆసుపత్రికి ఏవైనా సివిల్ వర్క్ ల అవసరాలపై ఆరా తీశారు. రోగులపట్ల వైద్యులు, సిబ్బంది ఆప్యాతను కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడుతూ ఏవైనా మీకు సమస్యలు ఎదుర్కొంటున్నారా..? మీకు వైద్యులు, సిబ్బంది తగిన సేవలను అందిస్తున్నారా...? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ, రాగిణి రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ చంద్రకృష్ణ, హాస్పిటల్ సిబ్బంది, రోగులు తదితరులు ఉన్నారు.

## ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డు

(మొదటి పేజీ తరువాయి)..

జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున, మిగతా 29 జిల్లాలకు రూ. మూడు కోట్లు, మున్సిపాల్టీలకు రూ. కోటి, కార్పొరేషన్లకు రూ. రెండు కోట్ల చొప్పున కేటాయించడం జరిగిందని చెప్పారు. వరదలకు దెబ్బ తిన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మరమత్తులు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సెంటర్లు, అంగన్ వాడీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 35 రకాల సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఖరీఫ్ సీజన్ నుంచే అందిస్తున్నామని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 7,144 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకాలు, 30 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం వస్తుందని అంచనా వేశామనీ, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేసున్నామని తెలిపారు. రైతాంగానికి చిన్న సమస్య రాకుండా కొనుగోళ్ల ప్రక్రి యను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.


# ఇటు గాంధీ జయంతి.. అటు మహాలయ అమావాస్య..

### పెద్దల పండుగకు గాంధీ గండం..

### మద్యం ప్రియులకు, మాంసాహారులకు తప్పని తిప్పలు

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:






తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన పండుగలలో ఒకటైన మహాలయ అమావాస్యను పెద్దల పండుగగా భావిస్తారు. ఈ పక్షం రోజులు స్వర్గస్తులైన పెద్దలకు తర్పణం చేయడం ద్వారా వారి ఆత్మలు శాంతిస్తాయని అందరూ భావిస్తారు. అందుకే తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా పిత్రు పక్షాలకు ప్రాధాన్యత ఉంది. అయితే ఈసారి పెత్తర (పితృ) అమామాస్య (మహాలయ అమావాస్య) అక్టోబర్ 2వ తేదీన (బుధవారం) వచ్చింది. ఇదే రోజు గాంధీ జయంతి. పెద్దల పండుగ అంటేనే శక్తికొద్దీ మాంసాహారం, మద్యం ఉంటాయి. స్వర్గస్తులైన వారికి అవి రెండూ నైవేద్యంగా సమర్పిస్తారు. ఆ తర్వాత ఇచ్చన వారు పుచ్చుకుంటారు. ఈసారి గాంధీ జయంతి రోజు రావడంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. గాంధీ జయంతి రోజు ప్రభుత్వం మద్యం, మాంసం దుకాణాలు తెరవడానికి అనుమతి లేదు. దీంతో ఇప్పుడు పెద్దలకు మద్యం, మాంసం ఎలా అని ఆందోళన చెందుతున్నారు.

### అనుమతికి డిమాండ్..

గాంధీ జయంతి రోజు మహాలయ అమావాస్య వస్తున్నందున ఈసారి మాంసం విక్రయాలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు. పౌల్ట్రీ ట్రేడర్స్ అసోసియేషన్ మాంసం విక్రయానికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించింది. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని భంగపర్చడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొందరు మంగళవారం నిర్వహించుకోవాలని భావిస్తున్నారు. కొందరు గురువారం పాటించాలని భావిస్తున్నారు. బుధవారమే చేయాలంటున్న పండితులు. ఇదిలా ఉంటే.. మహాలయ అమావాస్యను బుధవారం రోజే పాటించాలని పండితులు సూచిస్తున్నారు. ఈరోజు పాటిస్తేనే స్వర్గస్తులైనవారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొంటున్నారు. ముందురోజు, లేదా తర్వాతి రోజు పాటించడం వలన ఎలాంటి ఫలితం ఉండదని పేర్కొంటున్నారు. దీంతో కొందరు బ్లాక్ దందాకు తెర తీస్తున్నారు. మద్యం అమ్మకాలు రహస్యంగా సాగించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇక మాంసం కూడా షాపుల్లో కాకుండా ఇళ్లలో విక్రయించేందుకు చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. మహాలయ అమావాస్య నేపథ్యంలో అధికారులు కూడా చూసీ చూడనట్లు ఉంటారో..? లేదో.... చూడాలి మరి...

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సూర స్రవంతి

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర స్రవంతిని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మంగళవారం ఎల్బీనగర్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, సమాజంలో మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్లకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం..

### ఎమ్మెల్యే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

### భారతీయ జనతా పార్టీ డిమాండ్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు గుడులు కడితే బిచ్చగాళ్లు తయారవుతారని సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో హిందువులపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ... హిందువుల మనోభావాలు కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజుకు ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని అన్నారు. హిందువుల ఓట్లతో గెలిచి, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడడం, గుడులు కడితే బిచ్చగాళ్లు తయారవుతారని అనడం, హిందువుల మనోభావాలు దెబ్బతీయటమే లక్ష్యంగా పెట్టుకొని మాట్లాడారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే తన తప్పును గమనించి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట రూరల్ మండల అధ్యక్షులు పెద్దూరి రాజు, రాయపురం కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఐత రవి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ చెంగల సురేష్, సీనియర్ నాయకులు దేవేందర్ రావు, నాంపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపి, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూసీ ప్రక్షాళన షురూ

(మొదటి పేజీ తరువాయి)..

ఈ పరిస్థితుల్లో మాకు అం డగా ఎమ్మెల్యే ఉండరా..? అంటూ ఆయనకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు. దీంతో ఎమ్మెల్యే అక్కడకు వచ్చి బాధితుల పక్షాన నిలబడతామంటూ ప్రకటించారు.

నష్టపోతున్నాం.. న్యాయం చేయండి.. అధికారులు చెప్పే మాటలకు, బాధితులు వెల్లడిస్తున్న ఆవేదనలకు పొంతన లేకుండా పోతోంది. మూసీనది బాధితుల్లో కొంత గందరగోళ పరిస్థితిని సృష్టిస్తుంది. మీరంతట మీరు ఖాళీ చేసి డబుల్ బెడ్రూంలు తీసుకునేందుకు అంగీకరిస్తే.. మీకు ఈ డబుల్ బెడ్రూం ఉంటుంది, సిబ్బంది సహాకారం. వస్తువుల షిఫ్టింగ్కు వాహనాలు అందుబాటులో ఉంటాయి. లేకుంటే మీ ఇంటిని కూల్చివేయడం ఖాయం, డబుల్ బెడ్రూం ఇల్లును కేటాయించం.. రెండు విధాలుగా మీరు నష్టపోతారంటూ అధికారులు తేల్చిచెప్పుతున్నట్టు బాధితులు వెల్లడిస్తున్నారు.

## చౌటుప్పల్లో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

### ముఖ్య అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-చౌటుప్పల్:



నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యా సంస్థ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛం అందించి, ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ చాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగుదాల రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త బాలు మహేందర్, శ్రీ సీతారామ దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిలా మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుక్కల నరసింహ, మాజీ వార్డు సభ్యులు శ్రీ సీతారామ దేవస్థానం మాజీ ధర్మకర్త బీబీజె, మునుగోడు అధ్యక్షుడు పస్తం గంగా రాములు, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు మాదని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అన్నగా బతుకమ్మ చీరల కానుక

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు, మొరిపిరాల, మహబూబ్ నగరం, సన్నూరు వెంకటేశ్వర్ పల్లి, మైలారం గ్రామాల ఆడపచులకు అన్నగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ పండుగ కానుకగా 1200 మంది మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...సృష్టికి మూలం అమ్మ. ఆడబిడ్డలంతా సంతోషంగా జరుపుకునే పండగ బతుకమ్మ. ఇలాంటి పండగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి, ఆడబిడ్డల సంతోషంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. తాను ఎంత ఎదిగినా..ఎన్ని పేరుప్రఖ్యాతులు సంపాదించినా..నా పురిటిగడ్డ మైలారం అయినప్పటికీ, వివిధ గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడూ నేను సేవకుడినేనని అన్నారు. ఈ కార్యక్రమంలో లేతాకుల మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సురేందర్, రాథోడ్, కోల సంపత్, సాయికిరణ్, మహిళలు, చిన్నారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-నల్గొండ:



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రి నివాసానికి వెళ్లి, పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం మంత్రికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066